వై. రాంబాబు & శాయి

మార్కెట్లో పెళ్ళికొడుకులకు కావలసినంత గిరాకీ ఉన్నరోజులు. ఎవరెవరో వొస్తున్నారు. ఇన్ని వేలిస్తామని పాట పెంచుతున్నారు. ఉద్యోగం మేమే వేయించుకుంటామనీ, పెళ్ళి కొడుకు కాదూ కూడదంటే స్కూటర్ కొనిస్తామనీ, ఒకరిని మించి ఒకరు ఆఫర్లు యిస్తున్నారు. అంతవరకూ రేటు పెరుగుతోంది.

ఇంతకూ పెళ్ళికొడుకు పేరు-సుబ్బారావు ఎం. ఏ. ఫస్టు క్లాసులో పాసయ్యాడు. రేపో మాపో పెద్ద ఉద్యోగమే రావొచ్చు.

కొడుక్కి రోజు రోజుకూ రేటు పెరిగిపోడం చూచి కన్నతండ్రి ఉప్పొంగి పోతున్నాడు.

"చూశావుటే-నీ కొడుకు అదృష్టవంతుడు" అన్నాడోరోజు, సుబ్బారావు తండ్రి, పొద్దుటే గెడ్డం చేసుకుంటూ.

"ఏం అదృష్టమో ఏవిటో, వాడింకా పెళ్ళి చేసుకోడట" అంది సుబ్బారావు తల్లి.

అద్దంలో అతను ఉలిక్కిపడ్డాడు.

"ఏం వచ్చింది వాడికి?" అనడిగాడు, ముఖం తిప్పకుండానే.

"మీరే అడిగి చూడకూడదూ?" అని ఆమె కాఫీగ్లాసు గబుక్కున కిందపెట్టి, తన పనిమీద వెళ్ళిపోయింది.

గడ్డంనిండా సబ్బు పట్టించుకుంటున్న సుబ్బారావు తండ్రి చటుక్కునలేచి, అబ్బాయి గదిలోకి వెళ్ళాడు.

సుబ్బారావు బయటికి వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నాడు. విషయం ఎలా అడగాలో సు. తం. కి అర్ధంకాలేదు.

తండ్రినిచూసి, ఇదేదో కొంపమునిగే వ్యవహారమే అనుకున్నాడు సుబ్బారావు.

రెండుక్షణాలు తటపటాయించి "మీ అమ్మతో ఏదో అన్నావుట" అన్నాడు సు. తం.

"అవున్నాన్నా! నేనింకా పెళ్ళి చేసుకోను" అన్నాడు సుబ్బారావు. తలవాల్చుకుని

"ఇంకా అంటే"

"మంచి ఉద్యోగం వొచ్చి జీవితంలో స్థిరపడితేగాని నాకు పెళ్ళేవిటి?" అనేసి, గబగబా గదిలోంచి బయటపడాలని సుబ్బారావు ప్రయత్నించాడు.

ఏమనాలో తెలీక, "సుఖపడేయోగం ఉండాలి" అనబోయి. ఏమంటే ఏమనుకుంటాడో కొడుకని, ఏమీ అనకుండా, మిడుతూ మిడుతూ చూస్తూండిపోయాడు.

"నేనీ యింటిచాకిరీ చేసుకోలేకపోతున్నానురా! కోడలొస్తే బాధ్యతంతా అప్పగించి, కృష్ణారామా అనుకుంటూ కూర్చుంటాను" అని సుబ్బారావు తల్లి అంతకు ముందురోజు రాత్రి మొర పెట్టుకుంది

"ఊరుకో అమ్మా! ఇప్పుడప్పుడే నాకు పెళ్ళేవిటే" అనేసి తప్పించుకున్నాడు సుబ్బారావు.

ఒక్కగానొక్క కొడుకు. ఏం అనడానికి తల్లిదండ్రులకు ధైర్యం చాలడంలేదు.

అబ్బాయికి ఆప్తమిత్రుడనదగ్గ శంకరంతో పిల్లవాడి తండ్రి ఒకరోజు సంగతిచెప్పి. "నువ్వేలాగైనా మా వాడిని ఒప్పించాలోయ్" అంటూ బతిమాలుకున్నాడు.

సుబ్బారావు మంచి ఖులాసాగా ఉన్న సమయంలో శంకరం తాపీగా విషయం కదిపాడు.

"ఒరేయ్ శంకరం! ఇంటోనే అనుకున్నాను బయటకూడా నీ పోరు మొదలైందన్నమాట" అని విసుక్కున్నాడు సుబ్బారావు.

"పెళ్ళంటే నీ కెందుకురా అంత భయం" అనడిగాడు శంకరం.

"భయమా? నాకు భయమేవిట్రా! నాకిలాగే సుఖంగా ఉంది. ఈ సుఖాన్ని పాడుచేసే హక్కు మీ కెవరికీ లేదు" అన్నాడు సుబ్బారావు

"పోనీ-నీకింకా చదవాలనుందా?"

"ముందు అద్భుతమైన ఉద్యోగం సంపాదించుకోవాలి. జీవితంలో స్థిరపడ్డాక పెళ్ళాడితే, మనం ఒహళ్ళమీద ఆధారపడాల్సిన అవసరం ఉండదు"

"అది కాదురా- ఉద్యోగం వాళ్ళే వేయించుకుంటా మంటున్నారుగదరా-"

"ఏం నా అర్హతలను బట్టి ఉద్యోగం రాదని వాళ్ళ దయాదాక్షిణ్యాల మీద ఆధారపడాలా?"

శంకరం కాసేపు మౌనం వహించి, "అసలు పెళ్ళి చేసుకోకూడదని ఏమైనా నిర్ణయించుకున్నావేమో నని నాక్కొంచెం అనుమానంగా ఉంది" అంటూ అంటించాడు,

శంకరం తీరు చూస్తే సుబ్బారావుకు మరీ నవ్వొచ్చింది.

"ఆ మాటా నిజమేరా! పెళ్ళి చేసుకుంటే మన యిష్టం అంటూ ఏం ఏడవ్వుదురా! ఇప్పుడంటావా మనిష్టం,"

"అంటే నువ్వునిజంగా భయపడుతున్నట్టేగా" అన్నాడు చివరికి శంకరం.

"భయపడాల్సిందేమీ లేదురా. నిజం చెప్పాలంటే నా సుఖాన్ని పాడుచేసుకోవడం నాకిష్టం

ప్రాణమిత్రుడిని గదా నీ నుంచి దాచడం దేనికి? ఒక జ్యోతిష్కుడు నాకో నిజం చెప్పాడు. ఒరేయ్-ఇది విని మాత్రం నవ్వకు సుమా! నా పెళ్ళాం మహా గయ్యాళి అవుతుందట! నువ్వే చెప్పు-నరకంలో అడుగు పెట్టాలా?



లేదు అందుకే ప్రస్తుతానికి పెళ్ళి చేసుకోకూడదనుకున్నాను."

ఆవాల్టికి అలా గడిచింది.

"ఒరే శంకరం! నేను ఒక నిర్ణయానికొచ్చేశానురా!" అన్నాడు సుబ్బారావు, మరో రోజు.

"శుభవార్తతే సంతోషిస్తాను"

"శుభవార్తేరా పెళ్ళి చేసుకున్న మన మిత్రులందరినీ చూశాక, ఇంక ఈజన్మకి పెళ్ళి చేసుకోకూడదని నిర్ణయించుకున్నాను" అన్నాడు సుబ్బారావు

"ఇది శుభవార్తెందుకైందిరా?"

"నీ దృష్టిలో కాకపోవచ్చు. చెబుతాను విను, ప్రేమించి పెళ్ళి చేసుకున్న వాళ్ళు సైతం జీవితంలో సుఖం అనుభవించడం లేదని నాకో అనుమానం వచ్చింది పెద్దవాళ్ళ బలవంతానో, ఏదో సుఖం ఉందన్న భ్రమతోనో పెళ్ళైన తరువాత బాధ్యతలు పెంచుకోడమే తప్పు—పెళ్ళి వల్ల కొత్తగా సుఖం ఏదీ రాదన్నది నిజం ఏదో వ్యామోహం కొద్దీ మన సుఖాన్ని పాడు చేసుకోవడం శుద్ధ తెలివితక్కువ తనం"

"మళ్ళీ ఇంకోనాడు—

"బ్రహ్మ చర్యంలో గొప్ప సుఖం ఉందిరా" అంటూ ప్రారంభించాడు సుబ్బారావు

శంకరం వింటున్నాడు.

"నీకు నిజం చెప్పేస్తున్నాను. ప్రాణ మిత్రుడివి కదా నీనుంచి దాచడం దేనికి? ఒక జ్యోతిష్కుడు నాకో నిజం చెప్పాడు ఒరేయ్- ఇవి విని మాత్రం నవ్వకు సుమా! నా పెళ్ళాం మహా గయ్యాళి అవుతుందట! నువ్వే చెప్పరా! చూస్తూ చూస్తూ నరకంలోకి అడుగెట్టమంటావా? అందుకే వేదాంత గ్రంధ పఠనం ప్రారంభించాను. మనస్సు హాయిగా ఉంది. ప్రశాంతంగా ఉంది. ప్రాపంచిక సుఖాలకోసం ప్రాకులాడడం వృధా అనిపిస్తోంది" అరమూతలైన కళ్ళతో మెల్లగా చెప్పాడు సుబ్బారావు.

"ఇంక నా వల్ల కాదురా బాబూ!" అనుకున్నాడు శంకరం.

* * *

కొన్నాళ్ళపాటు శంకరం ఉద్యోగ పయత్నంలో మేనమామ ఇంటి దగ్గర ఉండవలసి వస్తోంది. అతనికి కాలెన్ క్లియర్ కాదు. పెళ్ళికి సిద్ధంగా మేనమామ కూతురు రెడీగా

# వివాహావేదిక

పి.యు.సి. పాసై వ్యాపారంలో స్థిరపడిన, గౌరవనీయ కుటుంబానికి చెందిన, 33 సం॥ల వయసు, 5 అ. 8 అం. ఎత్తుగల అందమయిన కాపు యువకునికి సాం[ప్రదాయ కుటుంబానికి చెందిన అందం, చదువు, సంస్కారం, ఆదర్శభావాలుగల, 28-35 సం॥ల మధ్య వయసుగల, తగిన హిందూ యువతి వధువుగా కావాలి. ఏ బాదర బందీలేని విడాకులు తీసుకున్నవారు, వితంతువులయినా పర్లేదు. ఆసక్తిగల వారు ఫొటో, వివరాలలో బాక్సు నెం-382, కేరాఫ్ ఆంధ్రభూమి సచిత్ర వారపత్రికకు వ్రాయండి.

(సిఎ-1528)

* * *

ప్రయివేటు సంస్థలో పనిచేస్తూ నెలకు రూ 1000 సంపాదిస్తున్న 33 సం॥ల వయసుగల వరునికి సంస్కారముండి, 30 సం॥లలోపు వయసున్న వధువు కావాలి. కుల, కట్నకానుకల ప్రసక్తిలేదు. వివరాలకు బాక్సు నెం-383, కేరాఫ్ ఆంధ్రభూమి సచిత్ర వారపత్రికకు వ్రాయండి.

(సి.ఎ-1529)

* * *

మంచి ఉద్యోగం, అభ్యుదయ భావాలు వుండి, డైరెక్టుగా సంప్రదించగల 30-35 వయసు యువతి (విధవ/విడాకులు) కావాలి. వరుడు విద్యావంతుడు, ఉద్యోగి. కుల,మత ప్రసక్తి లేదు. కృష్ణ, గుంటూరు ప్రాంతవాసులకు ప్రాధాన్యం. వివరాలకు బాక్సు నెం-384, కేరాఫ్ ఆంధ్రభూమి సచిత్ర వారపత్రికకు వ్రాయండి.

(సిఎ-1530)

28 సం॥ల వయసు, 5 అ. 1అం. ఎత్తు వుండి, మెట్రిక్ పాసై, హెల్త్ వర్కర్ ట్రయినింగ్ అయిన శ్రీవత్స గోత్ర బ్రాహ్మణ కన్యకు; జాతీయం చేయబడిన బ్యాంక్‌లో పనిచేస్తున్న, ఎమ్మే పాసైన 25 సం॥ల వయసుగల ఆమె సోదరునికి అదే కులానికి చెందిన వరుడు మరియు వధువు కావాలి. శాఖా భేదం అభ్యంతరంలేదు. కుందమార్పిడులకు ప్రాధాన్యం. వివరాలతో బాక్సు నెం-385, కేరాఫ్ ఆంధ్రభూమి సచిత్ర వారపత్రికకు వ్రాయండి

(సిఎ-1531)

* * *

బ్యాంకులో ఉద్యోగం చేస్తూ నెలకు రూ 1250 సంపాదిస్తున్న 28 సం॥ల వయసుగల వైదీకి వెలనాడు బ్రాహ్మణ యువకునికి పొడవైన, అందమయిన, 24సం॥లలోపు వయసుగల బ్రాహ్మణ యువతి వధువుగా కావాలి. వివరాలు బాక్సు నెం-386, కేరాఫ్ ఆంధ్రభూమి సచిత్ర వారపత్రికకు వ్రాయండి.

(సిఎ-1532)

* * *

ఏప్రిల్ 1943లో జన్మించి అమెరికాలో స్థిరపడ్డ, గ్రీనుకార్డు హోల్డరయిన, నియోగి బ్రాహ్మణ, భారద్వాజగోత్రపు యువతికి వరుడు కావాలి. శాఖాభేదం లేదు. అమెరికా వెళ్ళడానికి ఇష్టపడాలి. సంతానం లేని రెండవ సంబంధంవారు కూడా సంప్రదించవచ్చు. వధువు ఎత్తు 4అ. 11అం. తెల్లగా వుంటుంది ఆధ్యాత్మిక చింతన గల వ్యక్తికి ప్రాధాన్యం. వివరాలతో బాక్సు నెం-387, కేరాఫ్ ఆంధ్రభూమి సచిత్ర వారపత్రికకు వ్రాయండి.

(సి.ఎ-1571)

*

---

ఉంది. అయితే "పెళ్ళి కెదిగిన చెల్లెలుండగా, నీకు తొందరేవిటా)" అంటున్నారు శంకరం తల్లీ తండ్రీ చెల్లెలికేమో సంబంధం కుదరలేదింకా

శంకరం ఊర్నించి వొస్తూనే, సుబ్బారావింటి కెళ్ళాడు. సుబ్బారావు మంచి హడావిడిలో ఉన్నాడు. మరునాడే అతని పెళ్ళి. పెళ్ళికొడుకు తండ్రి శంకరాన్ని అభినందిస్తూ "మావాడి మనసు మార్చిన ఘనత నీదేనోయ్" అన్నాడు.

శంకరానికి నవ్వాలో ఏడవాలో తెలీలేదు.

సుబ్బారావుతల్లి గొప్ప సంబరపడిపోతోంది.

శంకరాన్ని చూస్తూనే సుబ్బారావు అందంగా నవ్వి, "సమయానికి వొచ్చావురా" అన్నాడు.

"నా బుర్ర గిర్రున తిరుగుతోంది అసలు నీకి పొడుబుద్ధి ఎలా పుట్టిందిరా?" అనడిగాడు శంకరం.

ఒక్క క్షణం సుబ్బారావు ముఖం తెల్లబోవడం శంకరం గమనించాడు.

"శ్రావణం మూఢం అన్నారు. వచ్చేవి పుష్కరాలు మళ్ళీ ముహూర్తాలు లేవంటున్నారు. పెళ్ళి కూతురును చూపించార్రా! బలవంతంగా ఒప్పించారు. ఏం చేయనుమరి! అందరూ చేసేసుకుంటున్నారు. తప్పలేదురా!!" అంటూ ఏడుపు ముఖం పెట్టాడు సుబ్బారావు.

గొప్ప అట్టహాసంగా జరిగింది పెళ్ళి శంకరం పెళ్ళికి విధిగా హాజరయ్యాడు. పెళ్ళికూతురు బంగారపు బొమ్మలా ఉంది బి.ఏ. పాసయిందట. కలిగినవారింటి ఏకైక పుత్రిక గనక వివాహం పెద్ద యెత్తునే జరిగింది.

ఆషాఢ మాసంలో మూడోరోజు సాయంకాలం సుబ్బారావు. శంకరం బజార్లో కలిశారు.

"ఏరా సుబ్రావ్! పాపం నీకు కష్ట కాలం" అంటూ సానుభూతి కురిపించాడు శంకరం.

సుబ్బారావ్ చాలా గంభీరంగా ఉన్నాడు "నేను చాలా పొరబాటు చేశ్శానా" అన్నాడు, బరువుగా.

శంకరం గతుక్కుమన్నాడు. అతనికి మిత్రుడంటే గొప్ప సానుభూతి ఏర్పడింది సుబ్బారావు ఎంతో ఆపదలో ఉన్నట్టుగా అనిపించింది అతని మనసుకేదో పెద్ద దెబ్బ తగిలిందనుకున్నాడు.

"వాట్ బ్రదర్!" అనడిగాడు. మెల్లగా శంకరం.

"మీరంతా చెప్పినా వినలేదు. ఒక భ్రమలో ఉండిపోయాను. ఇంతకాలం నేను పెళ్ళి చేసుకోకపోవడం నిజంగా పొరబాటే" అన్నాడు, సుబ్బారావు

శంకరానికి నోటిమాట లేదు.

"ఈ విరహంలో ఇంతసుఖం వుంటుందని అనుకోలేదు"

సుబ్బారావు ఇంకా ఏదో చెబుతూనే ఉన్నాడు. మెరుపూ లేదు. ఉరుమూలేదు. పెద్దపెద్ద చినుకుల్తో వర్షం ప్రారంభమైంది.

శంకరం పరుగులాంటి నడకతో సుబ్బారావు పిలుస్తున్నా వినిపించుకోకుండా ఇంటిదారి పట్టాడు.

*